# రేగొండ చుట్టూవున్న దేవాలయాలు

రేగొండగ్రామం చుట్టుప్రక్కల ఎన్నో ప్రశిద్ధిచెందిన ప్రాచీన కట్టడాలు, పవిత్ర దేవాలయాలు వున్నాయి.ఇక్కడకు వచ్చిన ప్రతివారు శ్రీ శ్వేత లక్ష్మి వరాహిమాత దర్శనానంతరం తప్పకుండ దర్శించదగ్గ స్థలాలివి.

1. కోటన్చ : శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం - ఈ దేవాలయం రేగొండ మండలంలొని అతిప్రాచీన ఆలయము, రేగొండకు 10 కిమీ దూరంలో వుంది. రేగొండ నుంచి ఆటోలు, టాక్సీలు దొరుకుతాయి. ప్రతి సంవత్సరము లక్షల్లో భక్తులు శ్రీలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుంటారు.

2. వరంగల్ : రేగొండ నుంచి 45 కిమీ , హైదరాబాద్ నుంచి 148 కిమీ దూరంలో వున్న వరంగలుకు ఆర్టిసి బస్సులు రేగొండ పోలిస్ స్టేషన్నుంచి ప్రతీ 15-20 నిముషాలకు దొరుకుతాయి. వరంగల్ కాకతీయ సామ్రాజ్యానికి రాజధాని-యిదే ఒరుగల్లు, ఏకశిలానగరం మరియు ఆంధ్ర నగరంగా కూడా పిలువబడేది. వరంగల్ ప్రాంతము- హనుమకొండ, వరంగల్,కాజీపేటల సమ్మేళనము.

వరంగలులో దర్శించదగ్గ ముఖ్యప్రదేశాలు :

a. వేయిస్థంభాల గుడి : ఈ చారిత్రాత్మకమయిన కట్టడం హనుమకొండలో వుంది. నక్షత్ర ఆకారంలో వున్న ఈవేయి స్థంభాల గుడిలో మూడు పవిత్ర ఆలయాలు వున్నాయి - శివాలయం, విష్ణు ఆలయం, సూర్యాలయం - వీటిని త్రికుటాలయం అంటారు. అతి సుందరంగా మలచబడిన వేయి స్తంభాలు, ఏక శిలతో చెక్కిన పెద్ద నందివిగ్రహం యిక్కడ చూడదగ్గ విశేషాలు.

b. భద్రకాళి ఆలయం : హనుమకొండ - వరంగల్ మధ్య సుందరమయిన భద్రకాళిసరస్సు ప్రక్కన వుంది. ఈ ఆలయం పులకేసి -2 చేత 625 ఏ.డిలో కట్టబడినదని శిలాశాసనాలను బట్టి తెలుస్తోంది. భద్రకాళి -కాకతీయ రాజుల కులదేవత.

c. వరంగల్ కోట కూడా చూడవలసిన వాటిలో ఒకటి.

3. రామప్ప గుడి : కాకతీయ రాజులచే నిర్మింపబడిన అద్భుత కట్టడాలలో మరొకటైన రామలింగేశ్వరస్వామి గుడి లేదా రామప్పగుడి - రేగొండ నుంచి సుమారు 27 కిమీ దూరంలో వుంది. ఈ శివాలయంనిర్మించిన రామప్ప అనే శిల్పి పేరున రామప్పగుడిగా ప్రసిద్ధిచెందింది.

4. కాళేశ్వరం : పవిత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తేశ్వరస్వామి దేవాలయం రేగొండ నుంచి సుమారు 75 కిమీ దూరంలో వున్న త్రిలింగదేశాల్లో ఒకటయిన కాళేశ్వరం లో వుంది,యిక్కడకు రేగొండ పోలిస్ స్టేషన్నుంచి ఆర్టిసిబస్సులు ప్రతీ 15-20 నిముషాలకు దొరుకుతాయి.

ఈ గుడిలో ఒకే పానవట్టంమీద రెండు శివలింగాలుంటాయి-ఒకటిసదాశివుడు,ఒకటి యముడు.
గోదావరి, ప్రాణహిత మరియు అంతర్వాహిని అయిన సరస్వతి నదులు కలుస్తాయిక్కడ - అందుకనే కాళేశ్వరంను - దక్షిణ త్రివేణిసంగమం అంటారు.

5. మేడారం : మేడారమ్ సమ్మక్క - సారక్కల గుడి రేగొండ నుంచి సుమారు 70 కిమీ దూరంలో వుంది, ఇక్కడనుంచి టాక్సీలు బాగా దొరుకుతాయి. రెండేళ్ళకొకసారి జరిగే మేడారమ్ సమ్మక్క - సారక్క మూడురోజుల జాతరకు మ.ప్ర., ఛత్తీస్ గఢ్, ఝార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో జనం వస్తారు.

6. మల్లూరు : హేమాచల లక్ష్మీ నృశింహ స్వామి వెలసిన మల్లూరు- రేగొండనించి 189 కిమీలు-కారులో సుమారు 6 గంటల ప్రయాణం. రేగొండనించి బస్సులు దొరుకుతాయి. హేమాచల నృసింహ స్వామి విగ్రహము-శిరోభాగం క్రిన్ద నుంచి యెక్కడ నొక్కినా మానవశరీరంలాగ చేతికి మెత్తగా తగులుతుంది. ఈ అద్భుత ధృశ్యాన్ని లింకు లో చూడవచ్చు: God statue in Warangal shakes - Tv9 - YouTube -- www.youtube.com/watch?v=_2dUY3kbe24